RNI APTEL/26/A4265

# మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

## నారాయణవనం పరాశరేశ్వరుని బ్రహ్మోత్సవ సేవలో సత్యవేడు శాసనసభ్యులు

## శ్రీ కోనేటి ఆదిమూలం



**మీతీర్పు(సత్యవేడు):**
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన టిటిడి అనుబంధ ఆలయం శ్రీ చంపకవల్లి సమేత పరాసరేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి జరిగిన రామేశ్వర వాహన సేవలో సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు.స్వామి వారిని ఎమ్మెల్యే కోనేటి దర్శనం చేసుకుని సత్యవేడు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టిటిడి అధికారులు ధర్మయ్య నాగరాజు భరత్లు ఎమ్మెల్యే మేళతాళాలు మంగళ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు.అనంతరం ఆయన పేరుతో అర్చన హారతులు అందించిన తర్వాత స్వామివారి మహాప్రసాద్ అని అందించారు ఈ సందర్భంగా టిటిడి అధికారులు ఎమ్మెల్యే కోనేటి అధిములం నుదుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు.స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అధికారులు.

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 04 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 18 జూన్ 2026 - 25 జూన్ 2026 | పేజీలు : 8 | వెల 5-00

# మంత్రి నారా లోకేష్ కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన బానుప్రకాష్ రెడ్డి దంపతులు

**మీతీర్పు(అమరావతి):**
టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి గారు, వారి సతీమణి రేఖా గారు మరియు వారి తనయుడు యువనేత శ్రీ గుడిపల్లి పృథ్వీ రెడ్డి గారు నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతిలో జూలై 2వ తేదీన జరగనున్న తమ కుమార్తె వైష్ణవి -- హర్షవర్ధన్‌ల వివాహ మహోత్సవానికి హాజరుకావలసిందిగా ఆహ్వానిస్తూ వివాహ శుభలేఖను అందజేశారు.ఈ సందర్భంగా బానుప్రకాష్ రెడ్డి దంపతులను మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# హైదరాబాద్ లో వెంకయ్య నాయుడు పుస్తకావిష్కరణ

## పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**మీతీర్పు(హైదరాబాద్ ):**
పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు జీవన ప్రస్థానంపై సీనియర్ పాత్రికేయులు మాశర్మ పుస్తకం రచించారు.పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ కన్వార్షన్ సెంటర్ లో అంగరంగ వైభవంగా అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొని, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ను ఘనంగా సత్కరించారు. వెంకయ్య నాయుడు, ఉషమ్మ దంపతులతో సాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితర ప్రముఖులతో ఆత్మీయంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆత్మీయంగా మాట్లాడారు.





# కూటమి ప్రభుత్వం నాయకులు ప్రజా సేవలో నిరంతరం ఉంటూ ... ప్రజా సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తారు : ఎమ్మెల్యే పులివర్తి నాని

### చంద్రగిరి పంచాయతీ కోటలోని కాలువ ఆధునీకరణ పనులకు స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

### గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది :ఎమ్మెల్యే





**మీతీర్పు(చంద్రగిరి):**
రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ,నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి పరుగులు పెడుతుంటే.... ఇటు నియోజకవర్గంలో పులివర్తి నాని గారు పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ, ప్రజల పక్షాన నిలుస్తూ చంద్రగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ఒదులో భాగంగానే చంద్రగిరి మండలం చంద్రగిరి కోట పరిధిలో కాలువ ఆధునీకరణ పనులను ఎమ్మెల్యే పులివర్తి నాని గారు భూమిపూజ నిర్వహించారు. స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించడం, మురుగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నాయుడుపేట తసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని కలసిన వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి



**మీతీర్పు(నాయుడుపేట) :**
నాయుడుపేట నూతన తసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ని వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని శాలువా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగ బందోబస్తు పై ఎస్పీ సమీక్ష

**మీతీర్పు(శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు):**
బారా షాహిద్ దర్గా రొట్టెల పండగ బందోబస్త్ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, IPS సమీక్ష సమావేశం నిర్వహించారు. లక్షలాది మంది భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. జఋఎ పర్యవేక్షణ, డ్రోన్ సర్వైలెన్స్, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, QRT ఒ దీణ టీమ్స్, డాగ్ స్క్వాడ్స్‌తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో సురక్షితమైన, సజావుగా జరిగే పండగ నిర్వహణకు జిల్లా పోలీసులు కట్టుబడి ఉన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.







## గురు పౌర్ణమి మహోత్సవాలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆహ్వానం

**మీతీర్పు(కావలి):**
గురు పౌర్ణమి సందర్భంగా ఈ నెల 27, 28, 29 తేదీలలో కావలి ముసునూరులోని శ్రీ సాయి క్షేత్రంలో నిర్వహించనున్న గురు పౌర్ణమి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ సాయి క్షేత్రం కమిటీ సభ్యులు మంగళవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేశారు.గురు పౌర్ణమి ఉత్సవాల నిర్వహణ, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను కమిటీ సభ్యులను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గురు పౌర్ణమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు.ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శ్రీ సాయి క్షేత్రంలో జరిగే గురు పౌర్ణమి మహోత్సవాల్లో తప్పకుండా పాల్గొంటానని, స్వామివారి ఆశీస్సులు పొందుతానని తెలిపారు.కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి క్షేత్రం కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## సి.ఎస్.ఆర్ నిధులతో వైద్య పరికరాలు:కేంద్రమంత్రి రాంమోహన్ నాయుడు

### ఇండియన్ అయిల్ కర్పూరేషన్ సేవలు మారువలేనివి

### శ్రీకాకుళం జిల్లాకు 4.51 కోట్ల రూపాయలను అందించిన ఐ.ఓ.సి





**శ్రీకాకుళం(మీతీర్పు):**
శుక్రవారం నాడు జిల్లా కేంద్రం అయినా శ్రీకాకుళం లో ఇండియన్ ఆయిల్ కర్పూరేషన్ అధికారులు ,కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడు మరియు స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి శ్రీకాకుళం నగరం లో వున్న సర్వజన ఆసుపత్రికి 4.51 కోట్ల రూపాయల నిధులు తో వైద్య పరికరాలు కొనుగోలుకు శ్రీకారం చుట్టారు.శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇండియన్ ఆయిల్ కార్పరేషన్ లిమిటెడ్ (IOCL) సి.ఎస్.ఆర్ నిధులు 4.51 కోట్లతో వైద్య పరికరాల ఏర్పాటుకు సంబంధించి ఏం.ఓ.ఏ మార్పిడి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నాను. ఈ తోడ్పాటు అందించిన ఇండియన్ ఆయిల్ కార్పరేషన్ లిమిటెడ్ చైర్మన్ అరవింద్ సింగ్ సాహ్నీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ నిధులతో మొత్తం 12 వైద్య విభాగాల్లో 38 అధునాతన వైద్య పరికరాలను రెండు నెలల్లో ఏర్పాటు చేయనున్నాము.జిల్లాలోనే అన్ని అధునాతన వైద్య సదుపాయాలతో కూడిన ఆసుపత్రిగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వెళ్తున్నామని వేదిక ద్వారా స్పష్టం చేశాను. ఆ దిశగా ప్రజలు, వైద్య సిబ్బంది, అధికారుల సహకారాన్ని అందించాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు మెరుగైన వైద్య, విద్య విషయం లో ప్రత్యేక చొరవ తీసుకుని నిరుపేద ప్రజలకు దేవుడిగా ఉన్నారని రాంమోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# మస్కట్ దేశంలో నరకయాతన అనుభవిస్తున్న బాధితురాలు



**పాకాల( మీ తీర్పు )** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కావలివారిపల్లి గ్రామానికి చెందిన పి.సుజాత మస్కట్లో చిరుకొని నరకయాతన అనుభవిస్తోంది.బతువు దెరువు కోసం ఏజెంట్ ద్వారా మస్కట్ కు వెళ్ళిన సుజాత సేటు వద్ద చిక్కుకొని నరకయాతన అనుభవిస్తున్నానని సెల్ఫీ వీడియో విడుదల చేశారు.సుజాతాను ఇండియా డబ్బులు ప్రకారం 4 లక్షల రూపాయలకు అక్కడ సేటుకు అమ్మేసినట్టు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.ఈమె గత నాలుగు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతోంది అని కుటుంబ సభ్యులు తెలిపారు.గత రెండు నెలలుగా తనకు జీతం కూడా ఇవ్వడం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.ఆరోగ్యం సరిగా లేదని చెప్పినా వేధిస్తున్నారని,టార్చర్ పెడుతున్నారని బాధితురాలు సెల్ఫీ వీడియో విడుదల చేసింది.ఇండియా నుంచి మస్కట్ కు పంపిన ఏజెంట్లు స్పందించక పోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో సుజాత చిక్కుకుంది.కుటుంబ సభ్యులు సుజాత గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుజాతను పంపించిన ఏజెంట్ పై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.కాకినాడకు చెందిన ఏడుకొండలు,వేణుబాబు అనే ఏజెంట్ల వివరాలు తెలిపింది.తనను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.

# యోగా ద్వారా మానసిక ఆరోగ్యం: సింగిల్ విండో చైర్మన్ కృష్ణమనేని సావిత్రి




**పాకాల( మీ తీర్పు)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కావలివారిపల్లి గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన యోగాంధ్ర--సంజీవని కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల మండల సింగల్ విండో చైర్మన్ కృష్ణమనేని సావిత్రి మాట్లాడుతూ ఇంటింటికి యోగా కార్యక్రమం ద్వారా యోగాను ప్రతి ఇంటికి చేరవేయడం అభినందనీయమన్నారు.అభివృద్ధి,సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యం పట్ల కూడా ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత వహించడం సంతోషకరమన్నారు.యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుంది.ముఖ్యంగా మహిళలు ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బషీర,సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాని



**పాకాల,జూన్23( మీ తీర్పు )**



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉట్లవారిపల్లి గ్రామం ఆనందగిరిలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీ శివపార్వతుల విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఆలయ ఈఓ యువరాణి,ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర,కమిటీ సభ్యులు,స్థానికుల సమక్షంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం నిర్వహించారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు,ఈఓ,చైర్మన్,కమిటీ సభ్యులు కలిసి ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలోని వినాయక స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకొన్నారు.ఆలయ మర్యాదలతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని'ని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఆలయ అభివృద్ధి,ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామ ప్రజలు,భక్తుల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ఆకాంక్షించిన తెలిపారు.భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రతి మంగళవారం స్వామివారి ఆలయంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేరు పోగు క్రాంతి కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి

**రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు దాసరి శివాజీ..**




కృష్ణలంక సీఐ నాగరాజు వేధింపులు తట్టుకోలేక విజయవాడకు చెందిన దళిత యువకుడు పేరు పోగు క్రాంతి కుమార్ గత నెల 22న ఆత్మహత్యకు పాల్పడ్డారని అయితే ఇంతవరకు ఆ కుటుంబానికి ప్రభుత్వం పరామర్శ గాని, న్యాయం కాని చేయలేదని వెంటనే సిఐ నాగరాజుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు దాసరి శివాజీ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన దళిత సంఘాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరు పోగు వెంకటేశ్వర్లు కుమారుడు అయిన క్రాంతి కుమార్ ను గత నెల 21 న వేరే కేసులో కృష్ణలంక సీఐ నాగరాజు తీసుకెళ్లి అతనిని కొట్టి వేధింపులకు గురి చేయడంతో అవమాన భారం భరించలేక అతను గత నెల 22వ తారీఖున ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు తెలిపారు. అయితే ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పేరు పోగు క్రాంతి కుమార్ కుటుంబానికి న్యాయం చేయలేదని ఆయన ప్రశ్నించారు. అదే కృష్ణలంక సీఐ నాగరాజు వేధింపులకు,ఆయన కొట్టిన దెబ్బలకు గాదే సాయి కృష్ణ మృతి చెందితే రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద సిఐ నాగరాజు పైన కేసు నమోదు చేసి సిట్ ను ఏర్పాటు చేసి కేసును వేగవంతం చేశారన్నారు. అలానే గాదే సాయికృష్ణ కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలానే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,రంగా యువసేన కూడా గాదె సాయికృష్ణ కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. అయితే దళితుడైన పేరు పోగు క్రాంతి కుమార్ కుటుంబానికి ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కానీ, ఎస్సీ కమిషన్ కానీ పరామర్శించి న్యాయం చేసింది ఏమీ లేదని తెలిపారు. హోం శాఖ మంత్రి ఒక దళిత మహిళ అయినా కూడా ఈ కుటుంబం పట్ల సానుభూతి వ్యక్తం చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక కమ్మ, కాపులకు ఒక న్యాయం ,దళితులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఇప్పటికే సంక్షేమ కార్యక్రమాలకు దూరంగా ఉన్న మాకు చావులో కూడా వివక్షతేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిఐ నాగరాజు పై ఎస్సీ ,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి దళిత కుటుంబమైన పేరు పోగు క్రాంతి కుమార్ కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సేన కావలి పట్టణ అధ్యక్షుడు ఒంగోలు అశోక్ బాబు, దళిత నాయకులు నరసింహారావు, మైనారిటీ సంఘు నాయకులు నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా 'యోగాంధ్ర' కార్యక్రమం

**చంద్రగిరి ( మీ తీర్పు )**




చంద్రగిరి ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో మాజీ బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గం సభ్యురాలు మేడసాని అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మేడసాని పురుషోత్తం నాయుడు, అలాగే జనసేన పార్టీ నాయకులు తపసి మురళీ రెడ్డి విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, విద్యార్థులతో కలిసి వారు కూడా యోగాసనాలు వేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు.

ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మేడసాని పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ... నేటి ఆధునిక కాలంలో ఒత్తిడిని జయించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి యోగా ఎంతో అవసరమని చెప్పారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే యోగాను తమ దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, దీనివల్ల ఏకాగ్రత పెరిగి చదువుల్లో రాణించవచ్చని ఆయన ఆకాంక్షించారు. భారతదేశ ప్రాచీన సంస్కృతి అయిన యోగాను ప్రపంచవ్యాప్తంగా గుర్తించారని, 'యోగాంధ్ర' లాంటి కార్యక్రమాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా దీనిపై అవగాహన కల్పించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

మరో ముఖ్య అతిథి, జనసేన నేత మురళీ రెడ్డి మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌లకు అలవాటుపడి మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారని, నిత్యం యోగా సాధన చేయడం ద్వారా జ్ఞాపకశక్తితో పాటు ఏకాగ్రతను కూడా పెంపొందించుకోవచ్చని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాంక్షిస్తూ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, విద్యార్థులంతా యోగాను నిత్య జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని మురళీ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం పిల్లలకు అల్పాహారం అందించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి నేతలు శంకర్ రెడ్డి, శివ జయప్రకాష్ రెడ్డి, వేణుగోపాల్, ఆది లక్ష్మీ, ఎంఈఓ లలిత కుమారి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# సర్ పక్రియపై అధికారుల అలసత్వం వీడాలి

**విద్యాసంస్థల భద్రతా తనిఖీలపై రాజకీయాలు**

**తగవు: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్**

**మీతీర్పు(కావలి):** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక నిశిత ఓటర్ల జాబితా పరిశీలన (Special Intensive Revision - SIR) కార్యక్రమంపై క్షేత్రస్థాయి అధికారులు అలసత్వం ప్రదర్శించడం సరికాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ, పారదర్శకమైన మరియు తప్పులులేని ఓటర్ల జాబితా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, అయితే స్థానిక స్థాయిలో డోర్-టు-డోర్ సర్వే సక్రమంగా జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యం కారణంగా అర్హులైన కొత్త ఓటర్లు, ముఖ్యంగా యువత ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కావున ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కావలి నియోజకవర్గంలో ాా×= ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా నెల్లూరు నగరంలోని కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులు నిర్వహిస్తున్న తనిఖీలను రాజకీయ రంగు పులమడం సరికాదని అన్నారు. విద్యార్థుల భద్రత, సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను విమర్శించడం బాధ్యతారాహిత్యమని అన్నారు.

అధికారులు తనిఖీలు నిర్వహించేందుకు వెళ్లిన సందర్భాన్ని ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ఉపయోగించుకోవడం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి తగదన్నారు. ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

అలాగే వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యార్థుల భద్రత వంటి కీలక అంశాలపై రాజకీయాలు చేయకుండా, ప్రజా ప్రయోజనాల కోసం నిర్మాణాత్మక సహకారం అందించాలని సూచించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ అయినా, విద్యార్థుల భద్రతకు సంబంధించిన తనిఖీలు అయినా ప్రజా ప్రయోజనాల కోసమే నిర్వహించబడుతున్నాయని, వాటిపై అనవసర రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని గుండ్లపల్లి భరత్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్,జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, ఓబీసీ జిల్లా నేత వల్లపు తిరుపతయ్య, నెల్లూరు సుభాష్, మెదరమెట్ల మణిదీప్,దేవాండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే ఇవ్వని అధికారులు

## సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో పౌర

# సమాచార శాఖ అధికారి

# వున్నట్టా..?లేనట్లేనా..?

- ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజా విజ్ఞప్తుల దినం రోజున అర్జీ పెట్టుకున్న దరఖాస్తుదారుడు
- 101 రోజులు గడిచినా సమాచారం ఇవ్వని అధికారులు
- అన్ని సక్రమంగా వుంటే కాలయాపన ఎందుకు..?

సూళ్లూరుపేట పట్టణంలో వున్న పురపాలక సంఘం కార్యాలయంలో వున్న పౌర సమాచార శాఖ అధికారులు పౌరులకు సమాచారం ఇవ్వవలసిన వున్న ఎందుకు ఇవ్వడం లేదు అన్నది పలు అనుమానాలకు తావిస్తోంది. పౌర సమాచార శాఖ చట్టం 2005 ను సూళ్లూరుపేట పురపాలక శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు అనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన అధికారులు కాలయాపన ఎందుకు చేస్తున్నారు అన్నది సూళ్లూరుపేట పురపాలక శాఖ అధికారులు కె ఎరుక. గత పురపాలక కౌన్సిల్ లో జరిగిన అవకతవకలు పై సూళ్లూరుపేట పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, తాజా జనసేన సూళ్లూరుపేట పట్టణ మాజీ అధ్యక్షుడు, యువనేత పొన్నా కాటయ్య,11.03.2026 తేదీ నాడు సూళ్లూరుపేట పురపాలక శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా సూళ్లూరుపేట పట్టణ పురపాలక శాఖ కార్యాలయం కు చెందిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం క్రింద కోరారు. అయితే సూళ్లూరుపేట పురపాలక శాఖ సమాచార హక్కు అధికారులు 101 రోజులు గడుస్తున్నా సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఉండడంతో 22.06.2026 తేదీ నాడు తనకు సమాచారం ఇవ్వని కారణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సూళ్లూరుపేట పురపాలక శాఖ కార్యాలయంలో అధికారులుకు పిర్యాదు చేసి, ఆ నకలు మరియు సమాచారం అడిగిన నకలను పలు సోషల్ మీడియా (వాట్సప్)గ్రూప్స్ లో పెట్టి, తాను తనకు సమాచారం ఇవ్వని కారణంగా లోకాయుక్త కోర్టును ఆశ్రయించి న్యాయం



అర్జీ రశీదు
PGRS - Monday Mandal Level
Tirupati

| | | | |
|---|---|---|---|
| Grievance No | TPT202606225615 | అర్జీ నమోదు తేది | 22-06-2026 |
| అర్జీ విభాగము | Municipal Administration-->Complaints On Secretariat Employees-Ward Administrative Secretary->Multiple Visits To The Secretariat | | |
| పేరు | PONNA KATAIAH | ఫోను | 9676874636 |
| జిల్లా | Tirupati | మండలము | Sullurpeta |
| సచివాలయము | KASAREDDYPALEM-(U), 21152003 | ప్రస్తుత నివాసం | 2-2-52, 2-2-52, KASAREDDYPALEM-(U), 21152003, Sullurpeta, Tirupati |
| పరిష్కరించు అధికారి | Commissioner, Sullurpet Municipality | | |
| గడువు | 15 Day(s) | పరిష్కరించు గడువు తేది | 07-07-2026 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | Commissioner, Sullurpet Municipality | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోను చేసి Grievance No చెప్పగలరు.



సమాచార హక్కు చట్టము
ఫారం ఎ
See Rule - 3

సూళ్ళూరుపేట,
తేది: 11-03-2026

దరఖాస్తు నమూనా ప్రజా సమాచారం కొరకు
శ్రీ పౌర సమాచార అధికారి సూళ్ళూరుపేట పురపాలక సంఘం
సూళ్ళూరుపేట, సూళ్ళూరుపేట మండలం, తిరుపతి జిల్లా.

దరఖాస్తుదారుని పేరు : పొన్నా కాటయ్య
పూర్తి చిరునామా : పొన్నా కాటయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సూళ్ళూరుపేట పురపాలక సంఘం, ఇంటి నెం.2-2-52, రాజీవ్ నగర్, సూళ్ళూరుపేట, తిరుపతి జిల్లా.

సంక్షిప్త వివరములతో సమాచారం కావలసినవి:

1. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో తేది 01-04-2021 నుండి తేది 11-03-2026 వరకు పురపాలక సంఘమునకు సంబంధించి ఎన్ని ట్రాక్టర్లు వున్నవి, ఎన్ని లారీలు వున్నవి, ఎన్ని జె.సి.బి.లు వున్నవి, వాటికి సంబంధించిన లాగ్‌బుక్ మరియు ఈ వాహనములకు వాడిన ఇంధనము ఇండెంట్ బుక్ వివరములు నెలసరి వారిగా వాటి పూర్తి వివరములతో నకలు కాపీలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
2. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో మన్నారుపోలూరు సచివాలయములో టౌన్ ప్లానింగ్ సెక్రటరిగా విధులు నిర్వహిస్తున్న శ్రీ డి. సతీష్ గారు తేది 01-11-2019 నుండి తేది 11-03-2026 వరకు వారి దినచర్య డైరి నకలు కాపీలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
3. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో సోనియాగాంధి నగర్ సచివాలయము నందు వార్డు డేటా ప్రాసెస్ సెక్రటరిగా విధులు నిర్వహిస్తున్న శ్రీ జి. నిరంజన్ గారు తేది 01-11-2019 నుండి తేది 11-03-2026 వరకు వారి దినచర్య డైరి నకలు కాపీలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
4. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో తేది 01-04-2021 నుండి తేది 11-03-2026 వరకు పురపాలక సంఘమునకు సంబంధించి కంటింజెంట్ బిల్లుల (సి-బిల్లులు) వాటి వివరములు మరియు చెల్లించిన జమా ఖర్చుల పూర్తి వివరములతో నకలు కాపిలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
5. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో తేది 01-04-2021 నుండి తేది 11-03-2026 వరకు పురపాలక సంఘమునకు సంబంధించి ఔట్ సోర్స్ ఉద్యోగుల సంఖ్య, వారి పూర్తి వివరములు మరియు వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారు, వారి నెలసరి జీతభత్యములు పూర్తి వివరములతో నకలు కాపిలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
6. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో తేది 01-04-2021 నుండి తేది 11-03-2026 వరకు పురపాలక సంఘమునకు సంబంధించి 001 పద్దు క్రింద సంఘమునకు వచ్చిన సాధారణ నిధులు, వాటి ఖర్చులు పూర్తి వివరములతో నకలు కాపిలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
7. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో తేది 01-04-2021 నుండి తేది 11-03-2026 వరకు పురపాలక సంఘమునకు సంబంధించి 002 పద్దు క్రింద సంఘమునకు వచ్చిన జీతభత్యముల నిధులు, వాటి చెల్లింపులు పూర్తి వివరములతో నకలు కాపిలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
8. సూళ్ళూరుపేట పురపాలక సంఘము ప్రస్తుత మున్సిపల్ కమీషనర్ గారు మొట్ట మొదటి విధుల వివరములు మరియు సూళ్ళూరుపేట మున్సిపాలిటి నందు ఎప్పుడు విధులలో చేరారు, వారి జాయినింగ్ ఆర్డరు మరియు అప్పటి నుండి ఈ రోజు తేది 11-03-2026 వరకు వారి దినచర్య డైరీ పూర్తి వివరములతో నకలు కాపిలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.
9. సూళ్ళూరుపేట పురపాలక సంఘంలో తేది 01-04-2021 నుండి తేది 11-03-2026 వరకు పురపాలక సంఘమునకు సంబంధించి మత్స్య మాంస మార్కెట్ ప్రతి సంవత్సర బహిరంగ వేలము పాటల వివరములు మరియు అధిక పాట పాడిన వారి వివరములు, వారు చెల్లించిన సైకము పూర్తి వివరములతో నకలు కాపిలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

నేను ఇందు మూలముగా మనస్ఫూర్తిగా సమాచారం కొరకు వర్తించని క్యాటగిరి అనెగ్జెంప్టెడ్ సమాచార చర్యలు 8 మరియు 9 ప్రజా సమాచార చర్యలు 2005 నుంచి అడుగుతున్నాను.

పురపాలక సంఘ కార్యాలయము 11 MAR 2026 సూళ్ళూరుపేట

11/03/2026
అర్జీదారుని సంతకము

Rs.5 COURT FEE भारत INDIA FIVE RUPEES

ఎడిటర్(మీతీర్పు):సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో పౌర సమాచార శాఖకు చెందిన అధికారులు పౌర సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగితే ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని సూళ్లూరుపేట పట్టణానికి చెందిన సూళ్లూరుపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్, తాజా జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నా కాటయ్యా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పొన్నా కాటయ్యా వాట్సప్ గ్రూప్ లో పెట్టిన వివరాలు మేరకు వివరాల్లోకి వెళ్తే, సూళ్లూరుపేట పట్టణంలో వున్న వున్న సూళ్లూరుపేట పురపాలక శాఖకు చెందిన కార్యాలయంలో ,కార్యాలయంలో జరిగిన పలు అవకతవకలకు సంబంధించి సూళ్లూరుపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పొన్నా కాటయ్యా సమాచార హక్కు చట్టం ద్వారా 11.03.2026 తేదీ నాడు కోరినానుని ,అయితే సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయ పౌర సమాచార శాఖ అధికారి తనకు 101 రోజులు గడిచినా తనకు సమాచారం ఇవ్వలేదని, న్యాయం అయినా, ప్రజలకు ఉపయోగపడే సమాచారం అడిగితే ఇవ్వలేదుని ఆవేదన వ్యక్తం చేస్తూ, పొన్నా కాటయ్య ,సూళ్లూరుపేట మున్సిపల్ పౌర సమాచార శాఖ అధికారికి అందజేసిన నకలు పత్రం ను సోమవారం నాడు పలు వాట్సఫ్ గ్రూప్స్ లో పెట్టి మరి తనకు సమాచారం ఇవ్వని కారణంగా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయినా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో పిర్యాదు చేసి, పిర్యాదు చేసిన పత్రం ను సైతం వాట్సఫ్ గ్రూప్స్ లో పెట్టి తాను లోకాయుక్త కోర్టు వారిని ఆశ్రయస్థాని తెలియజేసారు పొన్నా కాటయ్యా......

### పొన్నా కాటయ్యా సూళ్లూరుపేట పురపాలక శాఖ కార్యాలయ పౌర సమాచార శాఖ అధికారిని అడిగిన సమాచారం ను పూర్తి వివరాలను ఈ క్రింద పొందుపరుస్తూ....

1.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో తేదీ 01.04.2021 నుండి తేదీ 11.03.2026 వరకు పురపాలక సంఘం నకు సంబంధించి ఎన్ని ట్రాక్టర్లు ఉన్నవి, ఎన్ని లారీలు వున్నవి, ఎన్ని జేసీబీ లు వున్నవి, వాటికి సంబంధించిన లాక్ బుక్ మరియు ఈ వాహనాలకు వాడిన ఇంధనం ఇండియాంటి బుక్ వివరములు, నెలసరి వారీగా వాటి పూర్తి వివరములతో నకలు కాపీలు ఇవ్వవలసినది గా కోరుచున్నాము.

2.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో మన్నారుపోలూరు సచివాలయంలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ డి. సతీష్ గారు తేదీ 01.11.2019 నుండి తేదీ11.03.2026 వరకు వారి దినచర్య డైరీ నకలు కాపీలు ఇవ్వవలసినది కోరుచున్నాము.

3.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో సోనియాగాంధీ నగర్ సచివాలయం నందు వార్డు డేటా ప్రాసెస్ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ జి. నిరంజన్ గారు తేదీ 01.11.2019 నుండి తేదీ 11.03.2026 వరకు వారి దినచర్య డైరీ నకలు కాపీలు ఇవ్వవలసినది కోరుచున్నాము.

4.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో తేదీ 01.04.2021 నుండి తేదీ 11.03.2026 వరకు పురపాలక సంఘం కు సంబంధించి కంటెంజెంట్ బిల్లులు(సి బిల్లులు)వాటి వివరములు, మరియు చెలించిన జమ ఖర్చుల పూర్తి వివరములు తో నకలు కాపీలు ఇవ్వవలసినది గా కోరుచున్నాము.

5.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో తేదీ 01.04.2021 నుండి తేదీ 11.03.2026 వరకు పురపాలక సంఘం నకు సంబంధించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల సంఖ్య,వారి పూర్తి వివరములు మరియు వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారు, వారి నెలసరి జీతభత్యాలు పూర్తి వివరములు తో నకలు కాపీలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

6.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో తేదీ 01.04.2021 నుండి తేదీ 11.03.2026 వరకు పురపాలక సంఘం నకు సంబంధించి 001 పొద్దు క్రింద సంఘమునకు ఇచ్చిన సాధారణ నిధులు ,వాటి ఖర్చులు పూర్తి వివరములు తో నకలు కాపీలు ఇవ్వాలసినదిగా కోరుచున్నాము.

7.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో తేదీ 01.04.2021 నుండి తేదీ11.03.2026 వరకు పురపాలక సంఘం నకు సంబంధించి 002 పద్దు క్రింద సంఘమునకు వచ్చిన జీతభత్యాలు,నిధులు, వాటి చెల్లింపులు పూర్తి వివరములతో నకలు కాపీలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

8.సూళ్లూరుపేట పురపాలక సంఘం ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ గారు మొట్ట మొదట విధులు వివరములు మరియు సూళ్లూరుపేట మున్సిపాలిటీ నందు ఎప్పుడు విధులలో చేరారు,వారి జాయినింగ్ ఆర్డర్ మరియు అప్పట్టి నుండి ఈ రోజు తేదీ 11.03.2026 వరకు వారి దినచర్య డైరీ పూర్తి వివరములతో నకలు కాపీలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

9.సూళ్లూరుపేట పురపాలక సంఘం లో తేదీ 01.04.2021 నుండి తేదీ 11.03.2026 వరకు పురపాలక సంఘం కు సంబంధించి మత్య మాంస మార్కెట్ ప్రతి సంవత్సరం బహిరంగ వేలం పాటల వివరములు మరియు అధిక పాట పాడిన వారి వివరములు, వారి చెలించిన పైకము పూర్తి వివరములు తో నకలు కాపీలు ఇవ్వవలసినది గా కోరుచున్నాము.

**మిగతా వచ్చే వారం పూర్తి వివరాలు.... తో సహ మీ అభిమాన వార పత్రిక మీ మీతీర్పు లో ధైర్యంగా.....**

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం

### ఎమ్మెల్యేలు ,ఎంపీలు ప్రతిపాదనలు పంపించండి



**మీతీర్పు(నెల్లూరు):** పది సెంట్లలోపు స్థలం ఉంటే రూ.20 లక్షలు, 15 సెంట్లు అయితే రూ.30 లక్షలు, 20 సెంట్లు ఉంటే రూ.40 లక్షలు ఆలయ నిర్మాణానికి మంజూరు చేస్తాం. రామాలయమా.. శివాలయామా.. అమ్మవారి దేవాలయమా.. అనేది స్థానికుల నిర్ణయం మేరకు ఉంటుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ పరిధిలో ప్రతిపాదనలు పంపించాలి. జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ అందుబాటులో ఉన్నాయో గుర్తించాలి. సీఎం ఆదేశాల మేరకు శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలో ఐదు వేల ఆలయాల నిర్మాణం ఈ మూడేళ్లలో చేపడతాం.

# వివాహ వేడుకల్లో తిరుపతి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి భూమన అభినయ్





మీతీర్పు(తిరుపతి):తిరుపతి నగరం పలు వివాహ వేడుకల్లో, తిరుపతి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త,యువనేత భూమన అభినయ్ పాల్గొని నూతన వదువరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వాళ్ళ జీవితంలో వెలుగులు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు.

# రికార్డు స్థాయిలో ముక్కంటి హుండీ ఆదాయం



**మీతీర్పు(శ్రీకాళహస్తి):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నేడు నిర్వహించిన హుండీల లెక్కింపులో రూ. 26,939,190/- ( రెండు కోట్లు అరవై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట తొంభై రూపాయలు మాత్రమే) ఆదాయం లభించింది. ఇది దేవస్థానం చరిత్రలో హుండీ ద్వారా నమోదైన అత్యధిక ఆదాయంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ బి.కె. వెంకటేశులు మాట్లాడుతూ, స్వామి అమ్మవార్ల కృపతో భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు, భక్తులు విశేష భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ఫలితంగా ఈ రికార్డు స్థాయి ఆదాయం లభించిందని తెలిపారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ కె. సాయి ప్రసాద్ ఈ సందర్భంగా భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, దేవస్థానం అభివృద్ధి మరియు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు ఈ ఆదాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీ గుర్రప్ప శెట్టి , తిరుపతి జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఫణీంద్ర ,డీఈఓ శ్రీ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి ,బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. దేవస్థానం చరిత్రలోనే అత్యధిక హుండీ ఆదాయం నమోదు కావడం పట్ల అధికారులు, సిబ్బంది, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



# సూళ్ళూరుపేటలో బాలికలకు మహిళా భద్రత చట్టాలపై అవగాహన సదస్సు కల్పించిన సూళ్ళూరుపేట పోలీసులు





**మీతీర్పు (సూళ్లూరుపేట):**
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో, సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ ఆధ్వర్యంలో సూళ్ళూరుపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై అజయ్ కుమార్, విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి చట్టాలపై పరిజ్ఞానం ఆయుధమని పేర్కొన్నారు. ముఖ్యంగా పోక్సో (గూజూూ) చట్టం గురించి వివరిస్తూ, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన ఈ చట్టం ఎంతో శక్తివంతమైనదని, ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు ఒక పెద్ద ముప్పుగా మారాయని, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు బాలికలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, వ్యక్తిగత సమాచారం, ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోవడం ప్రమాదకరమని ఆయన సూచించారు. సైబర్ నేరగాళ్లు నమ్మకమైన మిత్రుల వలె నటించి, ఆ తర్వాత బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడే అవకాశాలు ఉంటాయని, కాబట్టి అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయడం వల్ల కలిగే అనర్థాల గురించి బాలికలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ?మిస్సింగ్ కేసులు, మహిళలపై జరుగుతున్న ఇతర అఘాయిత్యాల గురించి వివరిస్తూ, ఏదైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు లేదా ఆపదలో ఉన్నప్పుడు భయపడకుండా వెంటనే 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, అప్రమత్తత మరియు ఉన్నత విలువలు పాటించడం ద్వారా మాత్రమే బాలికలు గొప్ప ఆదర్శ పౌరులుగా ఎదగగలరని ఆయన ఆకాంక్షించారు. ఎస్సై అజయ్ కుమార్ చొరవతో జరిగిన ఈ అవగాహన సదస్సు, బాలికలకు చట్టపరమైన భరోసా కల్పిస్తూ, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టూరిస్ట్ బస్సుల పన్ను తగ్గింపుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ ఫలితం.. టూరిస్ట్ బస్సులకు భారీ ఊరట

### సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**మీతీర్పు(అమరావతి):**
ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ (AITP) కలిగిన టూరిస్ట్ బస్సులపై త్రైమాసిక పన్నును తగ్గించే ప్రతిపాదనకు నేడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చొరవతో ఈ ప్రతిపాదనను క్యాబినెట్ పరిశీలించి ఆమోదించింది. ప్రస్తుతం ప్రతి సీటుకు త్రైమాసికానికి రూ.4,000గా ఉన్న పన్నును రూ.2,500కు తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో టూరిస్ట్ బస్సు యజమానులకు గణనీయమైన ఊరట లభించడంతో పాటు ఇతర రాష్ట్రాలకు మారిన వాహనాల రిజిస్ట్రేషన్లు తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే అవకాశం ఏర్పడనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రవాణా రంగ అభివృద్ధి, టూరిజం ప్రోత్సాహం, వాహన యజమానుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని మంత్రి పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల అసోసియేషన్ సభ్యులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని అమరావతి సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలిపి కేక్ కట్ చేశారు. ప్రెసిడెంట్ గౌతమ్ కిరణ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ కెవిఆర్ నాని కార్యదర్శి రాంబాబు కోశాధికారి సందీప్ జాయింట్ కోశాధికారి సువర్చలాదేవి.

# ప్రకృతి వ్యవసాయంతో పశుగ్రాస భద్రతకు శ్రీకారం

- పచ్చిమేత కొరత నివారణకు చర్యలు
- వర్షాభావాన్ని అధిగమించేందుకు పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రణాళిక
- కరపత్రాలను విడుదల చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**మీతీర్పు (అమరావతి):**
రాష్ట్రంలో రానున్న వ్యవసాయ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాల నేపథ్యంలో పశుసంపద రక్షణ, పశుపోషకుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ చేపట్టింది. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పశువులకు పచ్చిమేత కొరత తలెత్తకుండా చూడాలనే లక్ష్యంతో పశుసంవర్ధక శాఖ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పశుగ్రాసాల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా "ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ (గ్రావీణా)" విధానంపై రూపొందించిన అవగాహన కరపత్రాలను రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం విజయవాడలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంతో పాటు పశుసంపదపై కూడా పడుతున్న నేపథ్యంలో రైతులు, పశుపోషకులు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ ప్రకృతి వ్యవసాయ సాంకేతికతలను అనుసరించడం ద్వారా మెరుగైన పశుగ్రాస దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పచ్చిమేత లభ్యత, పశుగ్రాస నిల్వ, తాగునీటి వసతులు, పశుసంరక్షణ చర్యలపై సమగ్ర సమాచారం అందించేందుకు ఈ కరపత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ద్వారా రైతులు, పశుపోషకులకు ఈ కరపత్రాలను పంపిణీ చేసి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. పశు సంపద పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా పశుపోషకులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర నాయుడు మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం ద్వారా పశుసంపదను సంరక్షించుకోవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, పశుపోషకులకు అవగాహన కల్పించేందుకు ఈ కరపత్రాలను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, పశు సంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర నాయుడు, శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మీ తీర్పు NEWS
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# సమాజ సేవా కోసం తహతహలాడుతున్న డాక్టర్ మశిలామణి

## వింజమురు పట్టణంలో ఆసుపత్రి ప్రారంభించి నిరుపేద ప్రజలకు సేవా చేస్తూ

మంచి డాక్టర్ అనిపించుకుంటున్న డాక్టర్ మశిలామణి

చిన్నపిల్లల వైద్య నిపుణులు గా విశేషమైన సేవలను అందిస్తున్న డాక్టర్ మశిలామణి

**మీతీర్పు (నెల్లూరు):**
డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ బాటలో నడుస్తూ సమజాసేవ కోసం పాటుపడుతున్నారు ప్రముఖ వైద్య నిపుణులు, విశ్రాంత ఉమ్మడి నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ,నిరుపేద ప్రజల డాక్టర్ మశిలామణి.ప్రభుత్వ అధికారిగా తన సేవలు న్యాయం బద్దంగా నిర్వహించి అందరి చేత శభాష్ అనిపించుకుని, ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో మారుమూల ప్రాంతాల్లో వైద్యశాలలు నిర్మించి నిరుపేద ప్రజలకు వైద్యం అందించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా మారుమూల ప్రాంతాల్లో పర్యటించి నిరుపేద ప్రజలకు వైద్యం అందించడానికి విశేషంగా కృషి చేశారు డాక్టర్ మశిలామణి. వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పధివి విరమణ చేసిన తరువాత వింజమురు పట్టణంలో చిన్నపిల్లలు వైద్యశాలను స్థాపించి మెట్ట ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు విశేషమైన కృషి చేస్తున్నారు. నిరుపేద కుటుంబం లో జన్మించిన డాక్టర్ మశిలామణి కష్టపడి చదువుకుని తల్లిదండ్రులు కష్టం వృధా కాకుండా పట్టుదలతో చదివి వైద్య విద్య ను పూర్తి చేసి శభాష్ అనిపించుకుంటూ ముందుకు పోతున్నారు డాక్టర్ మశిలామణి. కష్టం విలువ తెలిసిన డాక్టర్ మశిలామణి నిరుపేద ప్రజలకు తన ప్రజా ఆసుపత్రిలో ఉచితంగా సేవలు అందిస్తూ ఉచితంగా ముందులు అందిస్తూ వారికి ఆహారాన్ని సైతం ఉచితంగా అందించి నిరుపేద ప్రజలకు దేవుడు గా నిలుస్తున్నారు డాక్టర్ మశిలామణి. డాక్టర్ మశిలామణి నిజంగా మట్టిలో మాణిక్యం అనే చెప్పాలి. డాక్టర్ మశిలామణి డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ బాటలో నడుస్తూ సమాజానికి ఏదో కొంత తిరిగి ఇవ్వాలి అనే పట్టుదలతో నిరుపేద ప్రజలకు సేవా చేస్తున్నారు. డాక్టర్ మశిలామణి లాంటి సేవాభావం కలిగిన వైద్యులు రాజకీయాల్లోకి రావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలు కోరుతున్నారు. మరి డాక్టర్ మశిలామణి రాజకీయాల్లో ప్రవేశించి అవినీతి అనే రోగానికి చికిత్స అందిస్తారో లేదో చూడాలి మరి.





## వేదగిరి నరసింహుడి గుడిలో కోటంరెడ్డి నిధుల వరద

**నెల్లూరు జిల్లాలోని పురాతన దేవాలయాలలో నరసింహకొండ వేదగిరి నరసింహస్వామి అత్యంత ప్రసిద్ధుడు. సప్తర్షులు అక్కడ సమిష్టి తపస్సు చేశారన్న స్థల ప్రశస్తి ఉన్న కోవెల ఇది. ఈ దేవాలయం అభివృద్ధికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చాలానే కష్టపడుతున్నాడు. ఆ ప్రయత్నాలలో ప్రైవేట్ భక్తుల సహకారంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి తోడ్పాటు లభింపచేశాడు శ్రీధర్ రెడ్డి.**

**మొదటగా, దేముళ్ల మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, వేదగిరి అభివృద్ధి కోసం 9 కోట్ల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేశాడు. వీటితో చేపట్టబోయే పనులకు ఈ వారంలోనే టెండర్లు పిలుస్తారట.**

**కేంద్రం తలపెట్టిన “ప్రసాద” పథకంలో, ఈ గుడి అభివృద్ధి చేర్చారు. రాష్ట్రంలో, ఈ పథకం క్రింద నిధులు అందుకోబోతున్న ఏకైక దేవాలయం ఇదే కావడం విశేషం. రాష్ట్రంలో ఎండోమెంట్ గుర్తింపు పొందిన గుడులు 7 వేలకు పైగానే ఉన్నాయి. వాటి వేటికి లభించని కేంద్ర సహకారం ఒక్క వేదగిరికి మాత్రం అందుతుందంటే, మహా అదృష్టం క్రింద లెక్క. నిజానికి ఈ పథకం క్రింద వెంకయ్య నాయుడు గారు కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలోనే, నిధులు మంజూరైనాయి. కానీ పనులు చేపట్టడంలో ఆలస్యం కావడం, ఆ తర్వాత అసలు ఆ పథకాన్నే కేంద్రం రద్దు చేయడంతో, ఆ ప్రయత్నం సఫలం కాలేదు. అప్పటి నుంచి శ్రీధర్ రెడ్డి ఇటు వెంకయ్య నాయుడు గారిని, అటు డిఆర్‌డిశాశ్వతంగా గుర్తుండి పోతుంది.**

### శ్రీవాణి ట్రస్ట్ నుంచి ఆరు ఆలయాలకు నిధులు

**అభివృద్ధికి అనుమతించిన ప్రభుత్వం**

**అమరావతి, :** తితిదే బోర్డు, శ్రీవాణి ట్రస్ట్ తీర్మానాల మేరకు ఆరు దేవాలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనులకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సికింద్రాబాద్ (శ్రీగిరి)లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.50లక్షలు, ధర్మవరం (సిద్ధయ్యగుట్ట)లోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి రూ.50.85లక్షలు, సిద్దిపేట జిల్లా దొమ్మాటలోని శ్రీమహాకాళేశ్వర ఆలయానికి రూ.4.60 కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.అనకాపల్లి జిల్లా మునగపాకలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.1.75కోట్లు, సంగారెడ్డి జిల్లాలోని కించన్‌పల్లిలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.1.09కోట్లు, కర్నూలు జిల్లా హుస్సేనాపురం లోని శ్రీసుంకులమ్మ, మారెమ్మ దేవాలయానికి రూ.1.10కోట్ల నిధులు కేటాయించేందుకు అనుమతించింది.

## కోటపాలులురు రోడ్డు గుంతలు మయం

**ఆదమరిస్తే అంతే సంగతులు**

**జిల్లా కలెక్టర్ సారు జర పట్టించుకోవలని కోరుతున్న కోటపాలురు ప్రజలు**

**మీతీర్పు(సూళ్లూరుపేట):**
ఆ గ్రామంలో రాజకీయాలు శాసించిన నాయకులు నివసిస్తున్న సమయంలో ( గ్రామం లో అభివృద్ధి పనులు జోరుగా ఉండేవి. గతం గనం నేడు సున్యం గా తయారైంది పరిస్థితి. బద్దెపూడి పేరారెడ్డి దగ్గర నుంచి ఈసనక హర్షవర్ధన్ రెడ్డి దాకా కోటపొలురు గ్రామాన్ని నా భూతొ నా భవిష్యత్ అనే విధంగా అభివృద్ధి చేశారు. ఈసనక హర్షవర్ధన్ రెడ్డి హయాంలో అయితే సూళ్లూరుపేట మండలంలోనే కోటపొలురు గ్రామానికి ప్రత్యేక పేరు ప్రఖ్యాతులు ఉండేవి. ఈసనక హర్షవర్ధన్ రెడ్డి మరణించిన తర్వాత కోటపొలురు గ్రామాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు అన్నది అక్షర సత్యం. నేడు కోటపొలురు రోడ్డును పట్టించుకునే వారే లేరు. కోటపొలురు గ్రామానికి వెళ్ళాలి అంటే నరకయాతన అనుభవిస్తున్నారు ప్రజలు. రోడ్డు మొత్తం గుంతలు మయం.కోటపొలురు రోడ్డు లో ప్రయాణిస్తే యమలోకం కు వెళ్లినట్లే. సూళ్లూరుపేట లో వుండే అధికారులు కానీ పాలకులు గాని పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని కోటపొలురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గారైన ప్రత్యేక చొరవ తీసుకుని నూతన రోడ్డు మంజూరు చేయాలని కలెక్టర్ గారిని కోటపొలురు ప్రజలు వేడుకుంటున్నారు.





మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## ఆదర్శనగర్ కాలనీలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**వనపర్తి :**
వనపర్తి పట్టణంలోని చిట్యాల డబుల్ బెడ్రూమ్ ఆదర్శనగర్ కాలనీలో మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ ఆధ్వ ర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్య క్రమం నిర్వహించారు.కాలనీలోని అర్హు లైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి. కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అసోసి యేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహి ళలు పెద్ద సంఖ్యలో హాజరై చీరలను స్వీకరించారు.

## అంబేద్కర్ నగర్ విద్యార్థులను ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు తరలించాలని కలెక్టర్కు వినతి

**ఉప్పల్ :**



చిల్కానగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్లో కొన సాగుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులను ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు తరలించి వారి విద్యాభ్యా సానికి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కోరారు.నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్తో కలిసి ఎమ్మెల్యే కలెక్టర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, విద్యార్థులను ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు తరలించి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతూనే విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లా డుతూ అంబేద్కర్ నగర్ వాసులకు ఇచ్చిన హామీ మేరకు నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## మహిళల కు సుచి సంస్థ ద్వార అభివృద్ధిధ్యేయం

**తవణంపల్లి జూన్ 23**




మండల కేంద్రంలో సుచి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక అభివృద్ధి చెందుటకు 8 గ్రామాల్లో 30 మంది మహిళలకు హార్దిక అభివృద్ధి పెంపొందించు కొనుటకు మహిళలకు అవగాహన నిర్వహించి 30 మందిమహిళలకు 6 లక్షల రూపాయలు చెక్కును ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా సంస్థ అధినేత విజయ్ కుమార్ గ్లోరీ విజయకుమార్ ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంస్థ 6 లక్షల రూపాయలుచెక్కులను మహిళలకు అందజేశారు పూతలపట్టు తవణంపల్లి యాదమరి గ్రామాలలో మహిళలు గత 42 సంవత్సరాలుగా ప్రజలకు సాంఘికం ఆరోగ్యం విద్య అభివృద్ధి చెందుటకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పాల్ విజయ్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుచి సిబ్బందులు సామ్ సన్ ధనలక్ష్మి జాకప్ జాన్సన్ డి చిన్నయ్య పాల్గొన్నారు

# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

-జేపియార్ యూనివర్సిటీ ప్రో--వైస్ చాన్సలర్ వీజేకే. కిషోర్ సొంటి

-విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా 'ఉద్భవ్యా' నాలుగవ లెక్చర్





**గుంటూరు :**
చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో పద్మశ్రీ డాక్టర్ యలవర్తి నాయుడమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకుని "ఉద్భవ్యా -- ఇగ్నైటింగ్ విజ్డమ్, ఇన్స్పైరింగ్ చేంజ్" కార్యక్రమ సిరీస్లో భాగంగా నాలుగవ లెక్చర్ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ అదర్ ఫారిన్ లాంగ్వేజెస్, అలాగే డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. యువతలో నాయకత్వ లక్షణాలు, విలువలు, శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నైలోని జేపియార్ యూనివర్సిటీ ప్రో--వైస్ చాన్సలర్ వీజేకే. కిషోర్ సొంటి మాట్లాడుతూ భవిష్యత్ తరాల పిల్లలను తరగతి గదుల్లో ఎంతో జాగ్రత్తగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. బాధ్యతను భారం లాగా కాకుండా అవకాశంగా భావించాలని సూచించారు. దేశానికి సేవ చేయడం ఒక బాధ్యత మాత్రమే కాకుండా జీవితంలో దక్కే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు "అండర్స్టాండింగ్ సైన్స్ : ఏ సైన్స్ టు అండర్స్టాండ్" అనే అంశంపై ప్రసంగించారు.

జీవితానికి సంబంధించిన ఆధ్యాత్మిక కోణాన్ని వివరిస్తూ, మనిషి జీవితం ఒక ప్రయాణమని, జననం నుంచి మరణం వరకు అది ఒక వృత్తాకార చక్రంలా సాగుతుందని తెలిపారు. మరణాన్ని అంతిమంగా కాకుండా భౌతికంగా కనిపించకుండా పోవడంగా చూడాలని సూచించారు. మరణ వార్షికోత్సవం కంటే వ్యక్తి జీవితాన్ని, ఆయన చేసిన సేవలను స్మరించుకోవడమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

యవ్వనం ఒక బుడగలాంటిదని, అది శాశ్వతం కాదని, కాబట్టి యువత సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవితంలో ప్రభావం, అనుభవం, నేర్చుకోవడం, నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టడం వంటి అంశాలు వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని వివరించారు.

వినయం జీవితంలో అత్యంత ముఖ్యమైన లక్షణమని, మన గొప్పతనాన్ని మనమే ప్రచారం చేసుకోవడం కన్నా మన పనులు మాట్లాడేలా ఉండాలని సూచించారు. మనిషికి తెలివితేటలు మాత్రమే సరిపోవని, మంచి స్వభావం, నైతిక విలువలు, మంచి వ్యక్తిత్వమే విజయానికి పునాది అని పేర్కొన్నారు. వ్యక్తిత్వం అనేది మాటల్లో కాకుండా ప్రవర్తనలో కనిపించాలని సూచించారు. 21వ శతాబ్దపు లైఫ్ స్కిల్స్ గురించి మాట్లాడుతూ పరిశీలన, జిజ్ఞాస, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం, భావ వ్యక్తీకరణ, నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలు నేటి యువతకు అత్యంత అవసరమని తెలిపారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన ఇండియాస్ మోస్ట్ ప్యాషనేట్ సైన్స్ మెంటర్ ఈఆర్. శ్రీనివాస్ ఎస్జీ మాట్లాడుతూ దేశాభివృద్ధి శాస్త్ర, సాంకేతిక రంగాల పురోగతిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల అభివృద్ధి చరిత్రను పరిశీలిస్తే విజ్ఞానం, పరిశోధనలు, ఆవిష్కరణల ద్వారా సమాజంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. "సైన్స్ ఈజ్ ది ఓన్లీ సొల్యూషన్ ఫర్ డెవలప్మెంట్" అనే భావనను వివరిస్తూ, దేశం ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా బలోపేతం కావాలంటే శాస్త్రీయ ఆలోచనా విధానం ప్రతి యువతలో పెంపొందాలని సూచించారు. శాస్త్ర విజ్ఞానం మనిషి జీవన విధానాన్ని పూర్తిగా మార్చివేసిందని, ఆధునిక ప్రపంచంలో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, కమ్యూనికేషన్, రవాణా, అంతరిక్ష పరిశోధనలు వంటి ప్రతి రంగం సైన్స్, టెక్నాలజీ అభివృద్ధి ఫలితమేనని తెలిపారు.

టెక్నాలజీ కేవలం యంత్రాల అభివృద్ధికే పరిమితం కాదని, అది సమాజాన్ని రూపాంతరం చెందించే శక్తిగా మారాలని అన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కోర్ సైన్స్ సూత్రాలను లోతుగా అర్థం చేసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్, సైన్స్, టెక్నాలజీల మధ్య ఉన్న సంబంధాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. సైన్స్ ప్రకృతిలోని సూత్రాలను వివరిస్తే, ఇంజినీరింగ్ వాటిని ఉపయోగించి ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందిస్తుందని, టెక్నాలజీ ఆ పరిష్కారాలను సమాజానికి చేరవేస్తుందని వివరించారు.

నేటి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, విద్యార్థులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టించే ఆవిష్కర్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో జేపియార్ యూనివర్సిటీ ప్రో--వైస్ చాన్సలర్ వీజేకే. కిషోర్ సొంటి, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ మాజీ చైర్మన్, టొబాకో బోర్డు మాజీ చైర్మన్ యడ్లపాటి రఘునాథ్బాబు, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, కుమార్ పంప్స్ అండ్ మోటార్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కే. సుబ్రహ్మణ్యం, ఈఆర్. శ్రీనివాస్ ఎస్జీ, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు





## ప్రత్యేక అవసరాలున్న బాలలకు ఉపకరణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట :**
స్థానిక ఎస్.ఎస్. ఎన్ డిగ్రీ కళాశాల నందు ప్రత్యేక అవసరాలు కలిగిన 407 మంది బాలబాలికలకు రూ. 34.29 లక్షల రూపాయల విలువ చేసే 490 పరికరాలను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లు పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు నాణ్యమైన విద్య, వైద్యం, సంరక్షణ అందించడం ద్వారా సహిత విద్యను ప్రోత్సహిస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి పల్నాడు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందన్నారు.




యుడైస్ గణాంకాల ప్రకారం పల్నాడు జిల్లాలో ప్రాథమిక, మాధ్యమిక విద్య నభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు 3,363 మంది ఉన్నారన్నారు. వీరిలో 540 మంది భవిత కేంద్రాలకు హాజరవుతుండగా, మిగిలిన 2,820 మంది పిల్లలు తల్లిదండ్రుల వద్దే ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. వైకల్యం మరియు వైవిధ్యం ఉన్న విద్యార్థుల కోసం జిల్లాలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా పల్నాడు జిల్లాలో ప్రతి నెల నాలుగవ శనివారం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' నిర్వహిస్తూ, వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని వివరించారు.

?కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికల అవసరాలను గుర్తించి, వారికి తగిన విద్యా విధానంతో పాటు ఉచితంగా విద్యా పరికరాలు, శారీరక అవసరమైన పరికరాలను ప్రభుత్వం అందజేయడం వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రత్యేకంగా 'ఆటిజం సెంటర్లు' ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి కేంద్రాల ఏర్పాటుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె. రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్యామ్, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి, కో-ఆర్డినేటర్ సెల్వరాజ్, భవిత కేంద్రాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## జిల్లాను పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేయాలి



**బాపట్ల :** జిల్లాను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశం నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల కమిటీ సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ వారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు జిల్లాలో పరిశ్రమల కోసం 42 దరఖాస్తులు చేసుకోగా కమిటీ వాటిని పరిశీలించి 38 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసిందన్నారు. మిగిలిన 4 దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి అనుమతులకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట అధికారులకు సూచించారు. జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ మరియు ఈడిపి 2024-29, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 2020-23,2023-27 మరియు పిఎంఈజీపి ద్వారా 152 కొత్త పరిశ్రమలకు రూ.5.88 కోట్ల రాయితీ కల్పించినట్లు ఆమె చెప్పారు. జిల్లాలో టూరిజం పాలసీ కింద దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అనుమతులు,రాయితీలు వచ్చే విధంగా వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా టూరిజం అధికారిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక కుటుంబ ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదం పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట అధికారులకు తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ ప్రవేశపెట్టిన ర్యాంప్ కార్యక్రమం కింద బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 51 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించినట్లు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామకృష్ణ సంయుక్త కలెక్టర్ కు తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ప్రకాశం జిల్లాలో నిర్వహించిన బిజినెస్ ఎలైట్ మీట్ మాదిరిగా బాపట్ల జిల్లాలో కూడా ఏర్పాటు చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశాలు కల్పించాలని కమిటీ మెంబర్ వి. భక్తవత్సలం జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్టతను కోరారు. సంయుక్త కలెక్టర్ ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి రామకృష్ణను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిఎండిఐసి రామకృష్ణ, ఆర్టీవో పరంధామ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి ఆనంద పాల్, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ రామాంజనేయులు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## భారత పౌరసత్వం కల్పించాలి




**బాపట్ల :** భారత పౌరసత్వం పొందడానికి నమోదైన దరఖాస్తును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మంగళవారం విచారించారు. భారత పౌరసత్వంపై నమోదైన దరఖాస్తు విచారణ స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో మంగళవారం జరిగింది. భారత పౌరసత్వం పొందడానికి ఈ నెల ఒకటో తేదీన ఆన్ లైన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు వచ్చింది. నాకు భారత పౌరసత్వం కల్పించాలని 94 ఏళ్ల కొండ్రుగుంట మహాలక్ష్మమ్మ దరఖాస్తు చేసుకున్నారు. చిన్నగంజాం మండలం చింతగుంపల గ్రామానికి చెందిన ఆమె పౌర హక్కులు కల్పించాలని రాష్ట్ర సచివాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. తన భర్త నాగభూషణం మృతి చెందడంతో అమెరికా దేశంలో ఉన్న ఆమె కుమారుడు కె. బుచ్చయ్య వద్దకు వెళ్లారు. గ్రామాన్ని విడిచి వెళ్లిన కొండ్రుగుంట మహాలక్ష్మమ్మ 2000 సంవత్సరం జూలై 27వ తేదీన అమెరికాలో పౌరసత్వం పొందారు. కొంతకాలం అమెరికాలో ఉన్నారు. 2018 సంవత్సరంలో ఆమె కుటుంబంతో కలిసి స్వగ్రామానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఆమె కుమారుడు కొండ్రుగుంట కె.పిచ్చయ్య గుంటూరులోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాల డైరెక్టర్ గా ఉన్నారు. అవసాన దశకు చేరుకున్న మహాలక్ష్మమ్మ అప్పటి నుంచి చింతగుంపల గ్రామంలో నివసిస్తున్నారు. తిరిగి భారత పౌరసత్వం పొందేందుకు ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. భారత చట్ట ప్రకారం తిరిగి ఆమెకు పౌరసత్వం కల్పించడానికి నమోదైన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. తదుపరి ఆయన విచారణ జరిపారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తానని, చట్టానికి లోబడి ఉంటానని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ వద్ద ఒప్పంద వాగ్దానం చేశారు. వృద్ధాప్యంలో ఉన్న నాకు దేశంలో జీవించడానికి చట్టప్రకారం హక్కు కల్పించాలని కలెక్టర్ కు ఆమె విజ్ఞప్తి చేశారు. స్వదేశం, స్వగ్రామంలోనే నేను చనిపోవాలి, నా అంత్యక్రియలు ఇక్కడే జరగాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. విచారించిన తదుపరి నివేదికను రాష్ట్ర సచివాలయానికి పంపుతామని కలెక్టర్ చెప్పారు. అక్కడ నుంచి భారత ప్రభుత్వానికి నివేదిక వెళ్తోందని, ప్రభుత్వం నుంచి త్వరలో మీకు పౌరసత్వం వస్తుందని తెలిపారు

## మహిళలు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

**బాపట్ల :**
రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ విభాగ ఐజి రాజకుమారి తెలిపారు. మంగళవారం ఆమె బాపట్ల జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన ఆమెకు ఎస్పి ఉమామహేశ్వర్ పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టిన శక్తి యాప్ 1.5 కోట్ల మంది రిజిస్ట్రేషన్ లతో విజయవంతంగా నడుస్తుందని రాష్ట్రవ్యాప్తంగా 164 శక్తి బృందాలను ఏర్పాటు చేసి మహిళలకు ఏ రకమైన ఆపద వచ్చిన 8 నిమిషాల లోపే సత్వర సేవలు అందిస్తున్నామని చెప్పారు. తప్పిపోయిన 9007 మంది మహిళలను, బాలికలను సురక్షితంగా కాపాడి వారి కుటుంబాలతో కలిపామన్నారు. ఫోక్సో కేసులకు గురైన 2171 మంది బాధితులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో ధైర్యం నింపేమన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన శిక్షలు పడేలా చేయడానికి ప్రారంభించిన ఆపరేషన్ దండాయన అద్భుత ఫలితాలను ఇస్తుందని దీని ద్వారా నేరం జరిగిన 60 రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేయడం జరుగుతుందన్నారు. నిందితుల కదలికలపై నిఘా ఉంచేందుకు జియో టాకింగ్, ఫేషియల్ రికగ్నైజేషన్ వంటి సాంకేతికతను ఉపయోగిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5119 మంది పై సెక్సువల్ అఫెండర్ షీట్స్ తెరిచామన్నారు. ఆపరేషన్ దండయానా ప్రారంభించిన తర్వాత రికార్డు స్థాయిలో 595 కేసుల్లో శిక్షలు ఖరారవ్వగా 150 మందికి జీవిత ఖైదులు, నలుగురికి మరణశిక్షలు, ఆరుగురికి చివర శ్వాస వరకు జైలు శిక్షలు ఉన్నాయని తెలిపారు. బాపట్ల జిల్లాలోని ఈపురుపాలెం గ్రామంలో 2024 జరిగిన సంచలన అత్యాచారం హత్య కేసును పోలీసులు వేగంగా దర్యాప్తు జరిపి ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, ఆశ్రయం కల్పించిన వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష పడేలా చేశారన్నారు. బాధితురాలు కుటుంబానికి 10 లక్షల సహాయం అందించామని వివరించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు మహిళలకు కళాశాలలో పాఠశాలలు విద్యార్థినిలకు మహిళలు పనిచేసే ప్రదేశాలలో పోలీస్ సిబ్బందితో ప్రత్యేక శక్తి బృందాలను ఏర్పాటు చేసి వారి ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 4,539 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళలపై నేరాలకు పాల్పడిన 311 మంది పై సెక్సువల్ అఫెండర్ షీట్స్ తెరిచి వారిపై నిఘా ఉంచామన్నారు. జిల్లాలో 1.5 లక్షల శక్తి యాప్ డౌన్లోడ్ చేయించడం జరిగిందన్నారు ఆపరేషన్ దండయానా కార్యక్రమాల ద్వారా 39 కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు అయ్యాయని వాటిలో ఏడు జీవిత ఖైదులు, ఐదుగురికి 20 సంవత్సరాలకు పైగా జైలు శిక్షలు, 27 మందికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్షలు పడిందన్నారు. జిల్లాలో అనేక రక్షణ కార్యక్రమాల ద్వారా పోలీసులు చిన్నారులకు మహిళలకు తామున్నామనే బలమైన భరోసాను కల్పిస్తున్నామన్నారు.




## చిరు వ్యాపారులకు రోటరీ చేయూత

**-రూ.90 వేల విలువైన ఆరు తోపుడు బండ్ల పంపిణీ**

**బాపట్ల :** పండ్లు, కూరగాయలు, టిఫిన్లు విక్రయిస్తూ జీవనం సాగించే చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు జీవనాధారమని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోని విజయలక్ష్మీపురం రోటరీ కళ్యాణ మండపం వద్ద మంగళవారం రూ.90 వేల విలువైన రోటరీ చేయూత చక్రాలు ద్వారా ఆరు తోపుడు బండ్లను రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్టిక్ మొయినాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, మంగత్రం జ్యువెలర్స్, కె. ఉపేంద్ర గుప్త, ఎం. సుధీర్ కుమార్, కొల్లా శ్రీనివాసరావు, వేజండ్ల శ్రీనివాసరావు ఆర్థిక సౌజన్యంతో అర్హులైన నిరుపేద వ్యాపారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు లబ్ధిదారులు అద్దె బండ్లతో వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రోటరీ అందజేసిన తోపుడు బండ్ల వల్ల వారికి నెలకు సుమారు రూ.3 వేల వరకు ఆదా అవుతుందని, ఏడాదికి దాదాపు రూ.36 వేల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని వివరించారు. ఈ పొదుపు కుటుంబ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.
లబ్ధిదారులు ఈ బండ్లను సద్వినియోగం చేసుకోవాలని, వాటిని అమ్మడం లేదా కొనుగోలు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రోటరీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, సభ్యులు ఇ. హరిబాబు, కోళ్లపూడి ఉపేంద్ర గుప్త, కొల్లా శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ వలి (ఖాసిం), జెవి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.






## మాలల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

**బాపట్ల :**
పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం మాలల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాల ఐక్యత సమావేశం ఘనంగా నిర్వహించారు. మాల ఐక్యత వేదిక కోఆర్డినేటర్ సలగల చంటిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని మాలల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధితో పాటు రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.మాలల సంక్షేమ సంఘం నాయకులు కోట్ల గంగాధరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాల సాధనకు మాలలందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతి, యువత భవిష్యత్, విద్యా అవకాశాల విస్తరణ, సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాల మహా సభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ మాల సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మాలల ఐక్యతను మరింత బలోపేతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. యువత, మహిళలు, విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గోద జాన్ పాల్ మాట్లాడుతూ మాలల ఐక్యత ద్వారానే సమాజ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం ఐక్య ఉద్యమాలు కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాలల సంక్షేమ సంఘం నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు, విద్యార్థులు మరియు మాల సమాజానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది



## ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత: ఎమ్మెల్యే "ఏలూరి"

**పర్చూరు :**
ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రతి ఒక్కరితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, "ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజా దర్బార్ ద్వారా నేరుగా వినతులు స్వీకరించి పరిష్కరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయి. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు.
ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిపై సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## సూళ్లూరుపేట 10టీవీ కిరణ్ చూపు

# సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాలు వైపు

- ఎమ్మెల్యే అభ్యర్థి కోసం 10టీవీ కిరణ్ ప్రయత్నాలు
- ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న 10టీవీ కిరణ్

**సూళ్లూరుపేట నియోజకవర్గంలో రాజకీయాలు లోకి యువ ఆశా కిరణం త్వరలోనే రాబోతోందా?మీడియా రంగం నుంచి, అతి సామాన్యమైన కుటుంబం నుంచి సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు యువ ఎమ్మెల్యే ను చూడబోతున్నారా?సూళ్లూరుపేట నియోజకవర్గంలో చూస్తే ఏ నోటా విన్న ఇప్పుడు చెప్పబోయే పేరు వినబడుతోంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీసుకున్న నిర్ణయం వల్ల ఆటో డ్రైవర్ ఎమ్మెల్యే అయ్యాడు. ట్యూషన్ టీచర్ ఎమ్మెల్యే అయింది. డ్రావేర్ కుమారుడు ఎమ్మెల్యే అయ్యాడు.చికెన్ కొట్టే వ్యక్తి ఎమ్మెల్యే అయ్యాడు. ఇలా చెప్పుకుంటూ పోతే సామాన్య కుటుంబాల నుంచి రాజకీయ ప్రవేశం చేసి ఎమ్మెల్యే లు అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఆనాడు నందమూరి తారకరామారావు పుణ్యమాని సూళ్లూరుపేట నియోజకవర్గంలో సామాన్య కుటుంబాల నుంచి ఎమ్మెల్యే లు అయ్యారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం సామాన్య కుటుంబాలకు చెందిన వారిని ఎమ్మెల్యేలు గా మంత్రులు గా చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ సైతం సామాన్య కుటుంబాలకు చెందిన వారిని ఎమ్మెల్యేలు గా ఎంపీలుగా మంత్రులు గా చేశారు, ఇదే పద్ధతి అమలు జరిగితే సూళ్లూరుపేట నియోజకవర్గంలో కూడా రాబోయే ఎన్నికల్లో మీడియా రంగం నుంచి తొలి వ్యక్తి ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉంటుంది. అవకాశం ఏ వైపు నుంచి వస్తుందో అదృష్టం ఆ మీడియా ప్రతినిధి ఇంటి తలుపు తడుతుందా?వివరాలు లోకి వెళ్తే.........**

- దళితులు హక్కుల కోసం 10టీవీ కిరణ్ పోరాటం
- జర్నలిస్ట్ నాయకుడు గా విశేషమైన సేవలు అందిస్తున్న 10టీవీ కిరణ్
- సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు ఆశా "కిరణం"
- "కిరణం" సూళ్లూరుపేట నియోజకవర్గ యువతకు "వరం"
- మా అమ్మ చివరి కోరిక నెరవేరుస్తా అంటున్న 10టీవీ కిరణ్
- డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ బాటలో పాయనిస్తా
- కలలు కనడం వాటిని సాకారం చేసుకోవడం 10టీవీ కిరణ్ నైజం
- 10టివి కిరణ్ రాజకీయ ప్రవేశం పై సూళ్లూరుపేట నియోజకవర్గ యువత ఎదురుచూపులు
- ఓ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పదవి పై కన్నేసి ప్రయత్నాలు ప్రారంభించిన 10టీవీ కిరణ్
- కిరణ్ కు సూళ్లూరుపేట నియోజకవర్గంలో వున్న పలు పార్టీలకు చెందిన అగ్రనేతలు మద్దతు



ఎడిటర్ (మీతీర్పు) :

సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత సం!! కాలం నుంచి సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాల్లో ఓ పేరు ప్రముఖంగా వినబడుతోంది. ఏ నోటా విన్నా తమ్ముడు నీకు ఏమి తక్కువా నివ్వు రాజకీయాల్లోకి రావా, అన్నా మేము సైతం నీ వెంటే, బిడ్డ నివ్వు రాజకీయాల్లోకి రావా, ఇలా సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు మీడియా వర్గానికి చెందిన బిడ్డకు బ్రహ్మారథం పడుతున్నారు. చెప్పబోయే పేరు చిన్నది అయినా ఆ మూడు అక్షరాలు పేరు అణుబాంబు లాంటిది. ఆ పేరు 10టీవీ కిరణ్.10కిరణ్ సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు సుపరిచితమే.10టీవీ కిరణ్ అంటే తెలియని వారు ఉండరు సూళ్లూరుపేట నియోజకవర్గంలో. అతి సామాన్య కుటుంబం నుంచి మీడియా రంగంలోకి వచ్చిన 10వి కిరణ్ అనితకాలం కాలం లోనే సూళ్లూరుపేట నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చేకున్నారు అన్నది అక్షర సత్యం.10టీవీ కిరణ్ అందరి లాగా ఓ విలేకరిగా వుండి తన పని చూసుకుని ఇంటికి వెళ్ళిపోయే లాగా ఉండలేదు. నిత్యం 10 మంది గొంతు లాగా ఉండి. నిరుపేద ప్రజల సమస్యలను పరిష్కారం చేశాడు. నిత్యం ప్రజల మధ్య వున్నాడు. నిత్యం ప్రజల సేవలో వున్నాడు.10టీవీ కిరణ్ సేవలు గురించి ఎంత చెప్పినా తక్కువే. 10టీవీ కిరణ్ సేవలను గుర్తించిన అల్ ఇండియా దళిత జర్నలిస్ట్ అసోసియేషన్ 10టీవీ కిరణ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు గా నియమించింది. అప్పట్టి నుంచి 10టీవి కిరణ్ తిరుపతి జిల్లాలో దళిత విలేకరుల సమస్యలు పట్ల వేగంగా స్పందిస్తూ, వాళ్ళ అభివృద్ధి కి కృషి చేస్తున్నారు. మరియు సూళ్లూరుపేట నియోజకవర్గంలో దళిత ప్రజలు ఇబ్బందులు పడుతూ వుంటే హుషారుగా స్పందిస్తూ, వేగంగా అన్యాయం జరిగిన ప్రాంతానికి చేరుకుని భయం బెరుకు లేకుండా దళిత ప్రజలకు అండగా తన స్వరం వినిపిస్తూ దళిత ప్రజలు చేత వీడు మా బిడ్డ రా బిడ్డా నివ్వు ఎదగాలి నివ్వు రాజకీయాల్లోకి రావాలి అనే విధంగా దళిత ప్రజలకు అండగా ఉంటున్నాడు 10 కిరణ్. అప్పట్టి నుంచి 10 కిరణ్ చూపు సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాలు వైపు చూసే లా చేసాయి. మనం ఎందుకు రాజకీయాల్లోకి ఉండకూడదు. నిరుపేద ప్రజలకు నేను ఎందుకు సేవా చేయకూడదు అనే విధంగా 10టివి కిరణ్ ఆలోచన చేసి నిత్యం ప్రజల మధ్య ఉండి నిత్యం ప్రజల్లో వుంటూ ప్రజల కోసం పోరాటం చేస్తున్నారు 10 టీవీ కిరణ్. కిరణ్ అంటే సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు అంటే 10టీవీ కిరణ్ లా ముందుకు సాగిపోతున్నాడు10టివి కిరణ్. ఇకపోతే ఎమ్మెల్యే టికెట్ రావడం అంటే అంతా తేలికపాటి విషయం కాదు,10టీవీ కిరణ్ ఎమ్మెల్యే టికెట్ కోసం చాప క్రింద నీరులా ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించి కొంతవరకు విజయం సైతం సాధించాడు అని చెప్పకనే చెప్పాలి. ఆర్థికంగా బలవంతుడు కాకపోయినా 10టీవీ కిరణ్ తో చదువుకున్నా వారు విదేశాల్లో స్థిరపడిన నేపథ్యంలో మామ నివ్వు పోటీ చెయ్ మేము సహాయం చేస్తాం అని గట్టి భరోసా ఇచిన్నట్లు సూళ్లూరుపేట నియోజకవర్గంలో వున్న 10టీవీ కిరణ్ మిత్రులు చెబుతున్నారు.

## అసిస్టెంట్ సబ్ ఇన్వెక్టర్ రమణయ్య కు ఘన సత్కారం

**సబ్ ఇన్స్పెక్టర్ గా రమణయ్య.. ఘనంగా సత్కరించిన సిఐ మురళికృష్ణ**

**సూళ్ళూరుపేట(మీతీర్పు):**
సూళ్ళూరుపేట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా విశేషమైన సేవలందిస్తూ, తాజాగా సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన రమణయ్యను సూళ్ళూరుపేట సీఐ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) ఎం. మురళీకృష్ణ మాట్లాడుతూ, రమణయ్య పోలీస్ శాఖలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆయనకు ఈ పదోన్నతి లభించడం సంతోషకరమని పేర్కొంటూ, సీఐ మురళీకృష్ణ ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సూళ్ళూరుపేట ఎస్సై జి. అజయ్ కుమార్ మాట్లాడుతూ, రమణయ్యతో కలిసి పనిచేసిన సమయాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. రమణయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తోటి పోలీస్ సిబ్బంది కూడా ఎస్సై రమణయ్యకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.





తనకు లభించిన ఈ గౌరవానికి ఎస్సై రమణయ్య ధన్యవాదాలు తెలుపుతూ, తన బాధ్యతలను భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993